క్లుప్తంగా

నెట్టికంటుడి సన్నిధిలో పుట్టపర్తి ఎమ్మెల్యే



ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డికి స్వామివారి తీర్థ ప్రసాదాలు అందిస్తున్న దృశ్యం

గుంతకల్లు రూరల్: పుట్టపర్తి ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి శనివారం కసాపురం నెట్టికంటి ఆంజనేయస్వామిని దర్శించుకున్నారు. ఈసందర్భంగా ఆలయానికి విచ్చేసిన ఆయనకు ఆలయ అధికారులు, అర్చకులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం స్వామికి ఎమ్మెల్యే కుటుంబ సభ్యుల పేరున ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి తీర్థ ప్రసాదాలను, శేషవస్త్రాలను అందజేశారు.

ఏఐఎస్‌ఎఫ్ ఆవిర్భావ దినోత్సవం



జెండాను ఎగురవేస్తున్న సీనియర్ న్యాయవాది కేఎం అతావుల్లా

ధర్మవరం: పట్టణంలోని బీసీ బాలుర సంక్షేమ హాస్టల్‌లో శనివారం ఏఐఎస్‌ఎఫ్ 88వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. సంఘం మాజీ నాయకులు, సీనియర్ న్యాయవాది కేఎం అతావుల్లా ముఖ్య అతిథి హాజరై ఏఐఎస్‌ఎఫ్ జెండాను ఎగురవేశారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థుల సమస్యల పరిష్కారానికి సంఘం నిరంతరం పోరాడుతోందన్నారు. జిల్లా ఉపాధ్యక్షుడు పోతలయ్య, శివ, జగదీష్ పాల్గొన్నారు.

క్షతగాత్రుడికి ఆర్థిక సాయం

ముదిగుబ్బ: రోడ్డు ప్రమాదంలో గాయపడి అనంతపురంలోని ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న చిరగారిపల్లికి చెందిన భాస్కర్‌ను వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఇందుకూరి నారాయణరెడ్డి శనివారం పరామర్శించారు. వైద్య చికిత్సల కోసం రూ.30వేలు బాధితుని భార్య గంగాదేవికి అందజేశారు.

అవార్డు ప్రదానం



అమర్‌నాథ్‌కు అవార్డు అందజేసి సన్మానిస్తున్న శ్రీశ్రీకళావేదిక సభ్యులు

బత్తలపల్లి: శ్రీశ్రీ కళావేదిక అందించే అవార్డును మండలంలోని మాల్యవంతం గ్రామానికి చెందిన యువ కవి సాకే అమర్‌నాథ్ అందుకున్నారు. రాయలసీమ రాజకీయం అనే అంశంపై శ్రీశ్రీ కళావేదిక సంస్థ శనివారం లేపాక్షిలో కవితల పోటీలు నిర్వహించింది. ఈ సందర్భంగా నిర్వాహకులు అమర్‌నాథ్‌కు అవార్డు అందజేసి సత్కరించారు. అమర్‌నాథ్ సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా పని చేస్తున్నారు. తెలుగు భాషపై మక్కువతో కవితలు రాస్తున్నట్లు ఆయన తెలిపారు.

వాసవీమాతకు పూజలు



వ్రతంలో పాల్గొన్న మహిళా భక్తులు

పుట్టపర్తి అర్బన్: పుట్టపర్తి పట్టణంలో కొలువైన వాసవీమాత ఆలయంలో 7 శనివారాల వ్రతాలను శనివారం భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా పురోహితులు రాఘవేంద్ర ఆధ్వర్యంలో వాసవీమాతకు కుంకుమార్చన నిర్వహించారు. భక్తులు కొబ్బరి కాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు.

జూదరుల అరెస్ట్

కదిరి అర్బన్: మండలంలోని ఆలంపూర్ వద్ద పేకాట నిర్వహిస్తుండగా శనివారం రూరల్ అప్‌గ్రేడ్ స్టేషన్ సీఐ సూర్యనారాయణ తన సిబ్బందితో వెళ్లి దాడులు నిర్వహించారు. నలుగురు జూదరులను అరెస్ట్ చేసి రూ.40 వేలు స్వాధీనం చేసుకున్నారు.

వైభవోపేతంగా పెద్దసరిగెత్తు



నల్లబోయనపల్లిలో కొలువైన పీర్లు



తంబాపురంలో పూజలు అందుకుంటున్న పీర్లు



చంద్రాచెర్లలో పీర్లస్వాముల ఊరేగింపు

బత్తలపల్లి: మొహర్రం ఉత్సవాల్లో భాగంగా మండలంలోని నల్లబోయనపల్లి, తంబాపురం గ్రామాలలో శనివారం పెద్దసరిగెత్తు వేడుకలు ఘనంగా జరిగాయి. పీర్లమకాన్ వద్ద ఉదయం నుంచి ముజావర్లు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయా గ్రామాల్లోని ప్రజలు కుటుంబ సమేతంగా వచ్చి పీర్లస్వాములకు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. శుక్రవారం రాత్రంతా అగ్ని గుండంలోకి మొద్దులు వేసి అలాయి తొక్కుతూ కేరింతలు కొట్టారు. మహిళలు, పిల్లలు అన్న తేడా లేకుండా ఈ కార్యక్రమంలో పాల్గొని స్వాములను దర్శించుకున్నారు.

నేడు జలధి

నల్లబోయనపల్లి, తంబాపురం గ్రామాలలో కొలువైన పీర్ల స్వాములకు ఆదివారం జలిధి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు గ్రామ పెద్దలు తెలిపారు. ఉదయం పీర్లకు గ్రామోత్సవం నిర్వహించిన అనంతరం సాయంత్రం జలధికి తరలిస్తామని తెలిపారు.

కనగానపల్లి: మండలంలోని ముక్తాపురం, చంద్రాచెర్ల గ్రామాల్లో శనివారం పెద్ద సరిగెత్తు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు పానకాలు ఎత్తుకుని ఊరేగింపుగా వెళ్లి పీర్ల స్వాములను దర్శించుకున్నారు. చక్కెర చదివింపులు చేయించారు. చావిడిలో కొలువుదీరిన పీర్ల స్వాములను ప్రత్యేకంగా అలంకరించి గ్రామంలో ఊరేగింపు చేశారు. పిల్లలు, యువకులు రోజంతా అలాయి తొక్కుతూ సంతోషంగా గడిపారు.

రైతుల సంక్షేమమే లక్ష్యం

- ఎమ్మెల్యే పీవీ సిద్దారెడ్డి



ఆర్‌బీకేను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పీవీ సిద్దారెడ్డి

కదిరి అర్బన్: రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే డాక్టర్ పీవీ సిద్దారెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని పట్నం గ్రామంలో నూతనంగా నిర్మించిన రైతు భరోసా కేంద్రం, బల్క్‌మిల్క్ సెంటర్‌లను శనివారం జిల్లా అగ్రి అడ్వైజరీ బోర్డు చైర్మన్ ఆవుటాల రమణారెడ్డితో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ విత్తునుంచి పంటకోతల దాకా రైతులకు ఎలాంటి సమస్యలు లేకుండా రైతు భరోసా కేంద్రాల్లో సేవలు అందిస్తారని పేర్కొన్నారు. పంటల సాగుకు ఏడాదికి రూ.13500 మంజూరు చేస్తున్నారని పేర్కొన్నారు. పాడిరైతులు ప్రైవేటు డైరీలతో నష్టపోతుండటంతో ప్రభుత్వమే పాలసేకరణ కేంద్రాలను ప్రారంభించిందన్నారు. దీంతో పాడిరైతులకు గిట్టుబాటు ధర లభిస్తోందన్నారు. ఎంపీపీ అమరనాథ్‌రెడ్డి, సర్పంచ్ చలపతినాయక్, ఏఓ శ్రీనివాసరెడ్డి, వెటర్నరీ డాక్టర్ సునీత, అగ్రి అడ్వైజరీ బోర్డు జిల్లా మెంబర్ సుధీర్‌రెడ్డి,మండల కన్వీనర్ ప్రకాష్, పట్నం గంగిరెడ్డి, మధుకర్‌రెడ్డి, యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మణికంఠనాయక్ పాల్గొన్నారు.

బ్రిడ్జి నిర్మాణ పనుల పరిశీలన



పనులు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే సిద్దారెడ్డి

చిప్పలమడుగు, నాగూరువాండ్లపల్లికి వెళ్లే దారిలో మద్దిలేరువాగుపై చేపట్టిన బ్రిడ్జి నిర్మాణ పనులను ఎమ్మెల్యే సిద్దారెడ్డి పరిశీలించారు. త్వరితగతిన పనులు పూర్తి చేయాల కాంట్రాక్టర్‌ను ఆదేశించారు.

అధైర్య పడొద్దు.. అండగా ఉంటా

- ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి
- క్షతగాత్రులు, వ్యాధిగ్రస్తులకు పరామర్శ



వెంకటరమణమ్మ భర్త, రిటైర్డు ఉపాధ్యాయుడు వెంకటరెడ్డిని ఓదారుస్తున్న ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి

పుట్టపర్తి: రోడ్డు ప్రమాదాల్లో మృతి చెందిన, గాయపడిన, వ్యాధులతో బాధపడుతున్న వారి కుటుంబాలను ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి శనివారం పరామర్శించారు. అధైర్యపడవద్దని, అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో కొత్త చెరువుకు చెందిన వైఎస్సార్‌సీపీ కార్యకర్త సూరి భార్య మృతి చెందగా ఎమ్మెల్యే వెళ్లి పరామర్శించారు. కుటుంబ సభ్యులకు ధైర్యం నూరిపోశారు. రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ పెయింటర్ నగేష్, సాయి భార్య యమున, అనారోగ్యంతో బాధపడుతున్న చలపతి, గుండె వ్యాధితో బాధపడుతున్న డ్రైవర్ మూర్తిని ఎమ్మెల్యే పరామర్శించారు. అనారోగ్యానికి గురైన మరకుంటపల్లి గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ నేత రాంభూపాల్‌రెడ్డి భార్య ప్రమీలమ్మ, నరసింహారెడ్డి భార్యను, పక్షవాతానికి గురైన చెన్నమ్మను ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి పరామర్శించి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. రోడ్డు ప్రమాదంలో తలమర్లకు చెందిన వెంకటరమణమ్మ మృతి చెందగా ఆమె భర్త విశ్రాంత ఉపాధ్యాయుడు వెంకటరెడ్డిని ఎమ్మెల్యే పరామర్శించారు. కిడ్నీ సమస్యతో బాధపడుతున్న మాధవరెడ్డిని పరామర్శించారు. జిల్లా ట్రేడ్ యూనియన్ అధ్యక్షుడు సోమశేఖర్‌రెడ్డి, వక్ఫ్ బోర్డు జిల్లా ఉపాధ్యక్షుడు షాన్‌షేట్,మటన్ శంకర్, సొసైటీ అధ్యక్షుడు నాగభూషణ, భాస్కర్, పాదయాత్ర శంకర్, వైస్ సర్పంచ్ యుగంధర్, వెంకట్రాముడు, ఎంపీటీసీ కృష్ణారెడ్డి, ఎంపీపీ గాయత్రి, రెడ్డప్ప రెడ్డి, నెడ్‌క్యాప్ స్టేట్ డైరెక్టర్ మాదవరెడ్డి, మాజీ సర్పంచ్ శ్యామ్‌సుందర్‌రెడ్డి, పుట్టపర్తి ఎంపీపీ, కొత్తచెరువు పార్టీ కో–ఆర్డినేటర్ ఏవీ రమణారెడ్డి, కమ్మన్న ,ఓబిరెడ్డి పాల్గొన్నారు.

కళ్యాణదుర్గానికి నేటి నుంచి నూతన బస్ సర్వీసు

ధర్మవరం అర్బన్: ధర్మవరం ఆర్టీసీ డిపో నుంచి కళ్యాణదుర్గంకు నూతన సర్వీసు ఈనెల 13 నుంచి ప్రారంభమవుతుందని డిపో మేనేజర్ మోతిలాల్‌నాయక్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ధర్మవరంలో బస్సు ఉదయం 9.45 గంటలకు, 11.45, మధ్యాహ్నం 3.15, సాయంత్రం 4.30 గంటలకు బయలుదేరుతుందన్నారు. కళ్యాణదుర్గం నుంచి ధర్మవరానికి ఉదయం 8 గంటలకు, మధ్యాహ్నం 12.30 గంటలకు, 2 గంటలకు, సాయంత్రం 5.30 గంటలకు బయలుదేరుతుందన్నారు. ప్రయాణికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఖాద్రీశుని ఆలయం కిటకిట

కదిరి టౌన్: శ్రీఖాద్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయం శనివారం భక్తులతో కిటకిటలాడింది. కదిరి పరిసరాల ప్రాంతాల నుంచే కాకుండా వైఎస్సార్, చిత్తూరు, అనంతపురం జిల్లాలతోపాటు కర్ణాటక నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి శ్రీఖాద్రీశుని దర్శించుకున్నారు. భక్తులకు తీర్థప్రసాదలు అందజేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

ప్రజా ప్రయోజనాల కోసమే రోడ్డు విస్తరణ

- డీసీఎంఎస్ చైర్మన్ తాడిమర్రి చంద్రశేఖర్‌రెడ్డి



పనులు పరిశీలిస్తున్న తాడిమర్రి చంద్రశేఖర్‌రెడ్డి

తాడిమర్రి: ప్రజా ప్రయోజనాల కోసమే మండల కేంద్రంలో ప్రభుత్వం రోడ్డు విస్తరణ పనులు చేపట్టినట్లు డీసీఎంఎస్ చైర్మన్ తాడిమర్రి చంద్రశేఖర్‌రెడ్డి పేర్కొన్నారు. తాడిమర్రిలో అధికారులు చేపట్టిన రోడ్డు విస్తరణ పనులను శనివారం ఎంపీపీ పాటిల్ భువనేశ్వర్ రెడ్డి, సింగిల్‌విండో అధ్యక్షుడు వైటీ చంద్రశేఖర్‌రెడ్డితో కలసి ఆయన పరిశీలించారు. తాడిమర్రి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ అనంతపురం, వైఎస్సార్ జిల్లాలను కలుపుతూ తాడిమర్రి మీదుగా ప్రధాన రహదారి ఉందన్నారు. రోడ్డు ఇరుకుగా ఉండటంతో వాహనదారుల సౌకర్యం కోసం మాల్యవంతం నుంచి పార్నపల్లి వరకూ రోడ్డు ఆధునీకరణ కోసం రూ.7 కోట్ల నిధులు మంజూరైనట్లు తెలిపారు. దీంతో రోడ్డు విస్తరణ చేయాల్సి వచ్చిందన్నారు. అధికారికంగా 80 అడుగుల వెడల్పు రోడ్డు విస్తరణ చేయాల్సి ఉండగా గ్రామస్తుల అభ్యర్థన మేరకు ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి 60 అడుగులకే రోడ్డును విస్తరించాలని అధికారులకు తెలిపారన్నారు. ప్రధాన రహదారిలో ఇళ్లు ఉన్న వారు అధికారులకు సహకరించాలని ఆయన కోరారు. సింగిల్‌విండో మాజీ అధ్యక్షుడు పొరాళ్ల విజయభాస్కర్‌రెడ్డి, జొల్లిరెడ్డి అశ్వర్థ, ఉప సర్పంచ్ తాడిమర్రి రమణారెడ్డి, తాడిమర్రి శ్రీధర్‌రెడ్డి, పెద్ద ఓబిలేసు, మారక శివారెడ్డి, ఆర్వేటి రామాంజినేయులు, మల్లప్పగారి మాధవరెడ్డి, మల్లికార్జున నాయుడు పాల్గొన్నారు.

ప్రతి విద్యార్థికీ కంటి పరీక్షలు చేయించాలి



కంటిచూపు పట్టికలను అందిస్తున్న డాక్టర్ నరసింహులు

ధర్మవరం అర్బన్: విద్యార్థులందరికీ కంటిచూపు సమస్యలను పరిష్కరించడమే ధ్యేయమని విశ్రాంత జిల్లా అంధత్వ నివారణ అధికారి డాక్టర్ నరసింహులు తెలిపారు. పట్టణంలోని ఎస్‌బీఐ కాలనీలోని మధు కంటి వైద్యశాలలో శనివారం ప్రైవేటు పాఠశాలల నిర్వాహకులు, ఉపాధ్యాయులకు కంటి సమస్యలు, దృష్టిలోపాలపై పలు విషయాలను వివరించారు. విద్యార్థులు నిరంతరం చదువుతుండటం వల్ల కంటి సమస్యలు వస్తున్నాయన్నారు. ప్రతి విద్యార్థికీ కంటి పరీక్షలు చేయించాలని సూచించారు. పిల్లల కంటిచూపుపై తల్లిదండ్రులు దృష్టిసారించాలని తెలిపారు. అనంతరం ప్రైవేటు పాఠశాలల నిర్వాహకులకు కంటిచూపు పట్టికలను అందజేశారు. చేనేత ప్రముఖులు జయశ్రీ, ప్రైవేటు స్కూల్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆంజనేయులు, శంకర్‌నాయుడు, జాన్‌రెడ్డి, ప్రముఖ పట్టుచీరల వ్యాపారులు పార్థసారథి, ప్రైవేటు పాఠశాలల నిర్వాహకులు కొండారెడ్డి పాల్గొన్నారు.

మహనీయులను స్మరించుకోవాలి



జాతీయ జెండా ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి

పుట్టపర్తి: స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి శనివారం పుట్టపర్తిలోని తన క్యాంపు కార్యాలయంలో తపాలా శాఖ సిబ్బందితో కలిసి జాతీయ జెండా ఆవిష్కరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎంతోమంది ప్రాణ త్యాగాల ఫలితంగానే దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిందన్నారు. అలాంటి మహనీయులను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలన్నారు. పోస్టల్ శాఖ అధికారులు జైపాల్‌రెడ్డి, అల్లాబకష్ పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత



తరుణ్ కుటుంబ సభ్యులకు ఆర్థికసాయాన్ని అందజేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

కదిరి అర్బన్: కేరళలో అనారోగ్యంతో మృతిచెందిన కదిరి మండలం మరువతండాకు చెందిన తరుణ్ కుటుంబానికి ఎమ్మెల్యే పీవీ సిద్దారెడ్డి అండగా నిలిచారు. తరుణ్ మృతదేహాన్ని కేరళ నుంచి స్వగ్రామానికి తెచ్చేందుకు రూ.30 వేల ఆర్థికసాయాన్ని ఎమ్మెల్యే వైఎస్సార్‌సీపీ నాయకుల ద్వారా అందజేశారు. అదేవిధంగా వైఎస్సార్‌సీపీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మణికంఠనాయక్ రూ.10 వేలు అందజేశారు. పొట్టకూటి కోసం తరుణ్ కేరళ వెళ్లి అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలిసిందే. కార్యక్రమంలో ఎంపీపీ అమరనాథ్‌రెడ్డి, నాయకులు మధుసూదన్‌రెడ్డి, క్రిష్టానాయక్ పాల్గొన్నారు.

తనకల్లు: మండల పరిధిలోని వంకపల్లిలో వైఎస్సార్ సీపీ కార్యకర్త రామాంజినేయులు భార్య పార్వతమ్మ మృతి చెందింది. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే సిద్దారెడ్డి రూ.10 వేల ఆర్థిక సాయం ప్రకటించగా ఆ మొత్తాన్ని పార్టీ మండల కన్వీనర్ మధుసూదన్‌రెడ్డి శనివారం మృతుడి కుటుంబానికి అందజేశారు. నాయకులు శివరామిరెడ్డి, చామంతి వెంకటరమణ పాల్గొన్నారు.

పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలి



కిట్లు పంపిణీ చేస్తున్న మదన్‌మోహన్‌రెడ్డి

పుట్టపర్తి: పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని రూరల్ అగ్రికల్చర్ అండ్ డెవలప్‌మెంట్ సొసైటీ వ్యవస్థాపకులు మదన్‌మోహన్‌రెడ్డి పిలుపునిచ్చారు. పర్యావరణ పరిరక్షణపై స్థానిక సాయిగీత ఇంగ్లిష్ మీడియం స్కూల్, పుట్టపర్తి మండలం జగరాజుపల్లి మంగళకర కళాశాలలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రపంచ వ్యాప్తంగా పర్యావరణం దెబ్బతింటోందని, ఈక్రమంలో కొండలు, గుట్టలు, ఇంటి పరిసర ప్రాంతాల్లో పెద్ద ఎత్తున మొక్కలు నాటి పరిరక్షించాలన్నారు. అనంతరం విద్యార్థులకు కిట్లు అందించారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ సాయిగీత, తలమర్ల సంజీవరెడ్డి పాల్గొన్నారు.

నాణ్యమైన భోజనం అందించండి

ఎన్పీకుంట: విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని మండల సీపీఐ కార్యదర్శి జి.రమణ బీసీ బాలుర వసతి గృహం సిబ్బందికి సూచించారు. శనివారం ఆయన హాస్టల్‌ను సందర్శించారు. మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు.

ట్రాక్టర్ ఢీకొని కార్మికుడికి గాయాలు

సోమందేపల్లి: మండల కేంద్రంలోని పంచాయతీ కార్యాలయంలో పనిచేసే పారిశుధ్య కార్మికుడు మూర్తిని ప్రమాదవశాత్తూ ట్రాక్టర్ ఢీకొనడంతో తీవ్రంగా గాయపడ్డాడు. ఈ సంఘటన శనివారం చోటు చేసుకుంది. వివరాలు.. పంచాయతీ కార్యాలయ సమీపంలో పారిశుధ్య కార్మికుడు మూర్తి చెత్తను ట్రాక్టర్‌లో ఎత్తివేస్తున్నాడు. డ్రైవర్ అజాగ్రత్తగా వ్యవహరించడంతో వెనుక భాగంలో ఉన్న మూర్తి పై నుంచి ట్రాక్టర్ దూసుకెళ్లింది. ఈ ఘటనలో మూర్తి నడుముకు తీవ్ర గాయాలయ్యాయి. చికిత్స కోసం అతడిని పెనుకొండ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అనంతరం మెరుగైన చికిత్సల కోసం కర్నూలుకు తరలించారు. సర్పంచ్ గంగాదేవి, ఉప సర్పంచ్ వేణు, కార్యదర్శి నాగముణి తదితరులు కార్మికుడిని పరామర్శించారు.

ఇసుక ట్రాక్టర్ల సీజ్

రొళ్ల: మండల పరిధిలోని దొడ్డేరి గ్రామంలో శుక్రవారం రాత్రి అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను సీజ్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. వివరాల్లోకి వెళితే అధికారుల నుంచి అనుమతి లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్నట్లు గ్రామస్తుల ద్వారా సమాచారం అందడంతో మడకశిర సెబ్ సీఐ భార్గవరెడ్డి, మడకశిర ఎస్‌ఐ లోకేష్, రొళ్ల పోలీస్ సిబ్బందితో కలిసి దాడి చేశారు. ట్రాక్టర్‌ను అదుపులోకి తీసుకుని, కేసు నమోదు చేశారు.

రొద్దం: మండల కేంద్రంలోని పెన్నానది నుంచి శనివారం రాత్రి అక్రమంగా ఇసుక తరలిస్తున్న రొద్దం గ్రామానికి చెందిన ట్రాక్టర్‌ను సీజ్ చేసినట్లు ఎస్‌ఐ నాగస్వామి తెలిపారు. అనుమతి లేకుండా తరలించిన నాలుగు లోడుల ఇసుక డంప్‌ను స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు. ఎవరైనా అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు



ప్రత్యేక అలంకరణలో ఆంజనేయస్వామి

ముదిగుబ్బ: మండల కేంద్రంలో వెలసిన శ్రీ ఆంజనేయస్వామికి శ్రావణ మాసం శనివారం సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ పూజారి రంగస్వామి ఆధ్వర్యంలో గంధం పూజ, తమలపాకు పూజ తదితర వాటిని చేశారు. స్వామి వారిని దర్శించుకోవడానికి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు.



ఆంజనేయస్వామికి ఆకుపూజ

ఘనంగా ఆకుపూజ

బత్తలపల్లి: మండలంలోని పోట్లమర్రి గ్రామంలో వెలసిన శ్రీసీతారామాంజనేయస్వామి ఆలయంలో శనివారం రాత్రి విశేష పూజలు జరిగాయి. సీతారామలక్ష్మణసమేత శ్రీ ఆంజనేయస్వామి, వినాయకునికి ఆలయ అర్చకులు మారుతి ప్రసాద్, సాయికృష్ణ ఆధ్వర్యంలో ఆకుపూజ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భజన బృందాలు భక్తి గీతాలు ఆలపించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు.

రోడ్డు పనులు పూర్తి చేయాలి

ఎన్పీకుంట: మండల కేంద్రంలోని కదిరి–రాయచోటి ప్రధాన రహదారిపై శనివారం బీజేపీ నాయకులు ధర్నా నిర్వహించారు. కదిరి – రాయచోటి ప్రధాన రహదారిలో కదిరి నుంచి ఎన్.పీ.కుంట వరకు రోడ్డు విస్తరణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని, సర్పంచుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. బీజేపీ మండల కన్వీనర్ కచేటి రామ్మోహన్, జిల్లా మైనారిటీ మోర్చా కార్యదర్శి బాబ్జాన్ తదితరులు పాల్గొన్నారు.

బాధితులకు పరిహారం ఇవ్వాలి

తాడిమర్రి: రోడ్డు విస్తరణలో భాగంగా మండల కేంద్రం తాడిమర్రిలోని ప్రధాన రహదారిలో ఇళ్లు కోల్పోయిన బాధితులకు పరిహారం అందించాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు జంగాలపల్లి పెద్దన్న డిమాండ్ చేశారు. శనివారం ఆయన సీపీఎం, సీఐటీయూ నాయకులతో కలసి మాట్లాడారు. రోడ్డు విస్తరణ పనులతో వాహనదారుల సమస్యలు తీరుతాయన్నారు. దీన్ని మేము స్వాగతిస్తున్నామన్నారు. అయితే ఇళ్లు కోల్పోతున్న వారికి పరిహారం ఇవ్వకుండానే ఇళ్లు కూల్చరాదన్నారు. బాధితులకు పరిహారం ఇచ్చి న్యాయం చేయాలన్నారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా అధ్యక్షుడు ఇంతాయాజ్, సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు కదిరప్ప, సీఐటీయూ మండల అధ్యక్షుడు నారాయణ, రైతు సంఘం నేత పోతలయ్య తదితరులు పాల్గొన్నారు.

నివాళులర్పించిన ఎమ్మెల్యే

నల్లచెరువు: మండల పరిధిలోని బొమ్మిరెడ్డిపల్లికి చెందిన వైఎస్సార్ సీపీ కార్యకర్త గోవిందురెడ్డి (72) అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే పీవీ సిద్దారెడ్డి గ్రామానికి విచ్చేసి గోవిందురెడ్డి మృతదేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఎంపీపీ రమణారెడ్డి, సర్పంచ్ శ్రీనాథ్‌రెడ్డి, సింగిల్ విండో అధ్యక్షుడు జయచంద్రారెడ్డి పాల్గొన్నారు.

బాబయ్య దర్గా వద్ద నేడు దివ్య వస్తువుల ప్రదర్శన

పెనుకొండ: పట్టణంలోని బాబయ్య దర్గా వద్ద మహమ్మద్ ప్రవక్త, వారి మనవలు హసేన్, హుసేన్‌కు చెందిన దివ్య వస్తువులను ఆదివారం ప్రదర్శించనున్నారు. ఉదయం 10 గంటల నుంచి కేశాలు, దుస్తులు, రుద్రాక్షలు, తలపాగా ఇతర 40 రకాల వస్తువులను ప్రదర్శనలో ఉంచనున్నారు. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లను దర్గా పీఠాధిపతి దగ్గరుండి పర్యవేక్షించారు.